విద్యకు అధిక ప్రాధాన్యం

● ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యాకానుకలో భాగంగా శనివారం రెండో సెమిస్టర్ పుస్తకాల పంపిణీ చేశారు. హెచ్‌ఎం కె.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పేదల్లో విద్యాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరించారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక, వంటి అనేక బృహత్తర కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. నాడు–నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ పనిచేస్తున్నారని తెలిపారు.

టీడీపీ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

చంద్రబాబు పాలనలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రెండు రోజుల క్రితం కనిగిరిలో జరిగిన పాదయాత్రలో టీడీపీ నేత నారా లోకేష్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే విద్యా వసతి, విద్యా దీవెన, అమ్మఒడి పథకాలను తీసివేస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఆయా పథకాలకు సంబంధించిన నగదును పాఠశాల యాజమాన్యాలకు అందచేస్తానంటూ.. పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభివృద్ధికి దోహదపడేలా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, మెరుగైన విద్య, అనేక మౌలిక వసతుల కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు, ఎంఈఓల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు సంజీవి, నారాయణరెడ్డి, కౌన్సిలర్లు దేవరాజ్, బాలాజీ, మందాది కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

మర్రిపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సొసైటీ మాజీ అధ్యక్షుడు మొల్లల శివరామిరెడ్డి అన్నారు. మండలంలోని కాకర్ల, గార్లపేట హైస్కూల్లో శనివారం సెమిస్టర్–2 పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన పుస్తకాలు, యూనిఫాం, బెల్ట్, షూస్, బ్యాగ్‌లు భద్రపరుచుకుని బాగా చదువుకోవాలన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక తదితర పథకాలు వినియోగించుకోవాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడం ఆనందకరమన్నారు. కాకర్ల సర్పంచ్ మేళం శివన్నారాయణ, ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, తూగుట్ల భిక్షాల్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఆదిశేషు, ఉపాధ్యాయులు బీడీ కిశోర్‌కుమార్, ఎల్.సలోమి, శ్రీరాం మురళి, ఎస్కే గౌస్‌బాషా పాల్గొన్నారు.

సింగరాయకొండ: విద్యా వ్యవస్థలో నూతన ఒరవడిని తీసుకొచ్చి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే కాకుండా విద్యలో కూడా నూతన విధానాలు అవలంబిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి అన్నారు. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సెమిస్టర్–2 పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు మాధవ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బుర్లా సుధాకరరెడ్డి, నాయకులు కె. కృష్ణారెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, తాతయ్య పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): నూతన విద్యా విధానం విద్యార్థులకు ఎంతో మేలని ఎంఈఓ బి.నాగేంద్రవదన్ అన్నారు. జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట కేజీబీవీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సెమిస్టర్–2 పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఎస్‌ఓ స్రవంతి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. చిర్రికూరపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంఈఓ–2 డోలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమిస్టర్–2 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు డి.అనూరాధ, గ్రామస్తులు పి.వీరయ్య, మాతంగి రిచర్డ్స్ పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): స్థానిక కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థినులకు ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శనివారం సెమిస్టర్–2పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక అందజేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఎంఈఓ జే ప్రసాద్‌రావు, కేజీబీవీ ఎస్‌ఓ కొండారెడ్డి, మాబు, వీరాంజనేయులు, కె.వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

పొన్నలూరు: విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని సర్పంచ్ చొప్పర జ్యోతి అన్నారు. మండలంలోని విప్పగుంట జెడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. జ్యోతి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే నాడు–నేడు పథకంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. విద్యార్థుల ఉన్నతమైన చదువులకు కావాల్సిన వసతులు పూర్తి స్థాయిలో కల్పిస్తున్నారన్నారు. హెచ్‌ఎం సజ్జల వెంకటేశ్వర్లు, ముప్పా కోటేశ్వరరావు, చొప్పర మహేంద్ర పాల్గొన్నారు.



సీఎస్‌పురంలో విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు



మర్రిపూడిలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న శివరామిరెడ్డి

క్లుప్తంగా

రైతుల సంక్షేమానికి కృషి



ప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీ నేతలు

పామూరు: రైతుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పీడీసీసీ బ్యాంకు చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాదరెడ్డి అన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం పామూరు వచ్చిన ఆయన్ను స్థానిక నాయకులు కలిసి రైతులకు రుణాలు ఇప్పించాలని కోరగా..రైతుల సంక్షేమం, వ్యవసాయానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను పార్టీ జిల్లా కార్యదర్శి అంబటి కొండారెడ్డి, పార్టీ యూత్ నాయకులు ఇర్రి క్రిష్ణారెడ్డి, యాటా రాఘవేంద్ర, ఓగూరి ఏడుకొండలు, అంచూరి సత్యంరెడ్డి, ముడియాల అనంతరెడ్డి, శ్యామల మాల్యాద్రిరెడ్డి, పిక్కిలి రమణయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ అంబటి వెంకట సుబ్బమ్మ పలువురు ఘనంగా సన్మానించారు.

రికవరీపై దృష్టి సారించాలి



వీఓఏలతో మాట్లాడుతున్న గుంజి రాంబాబు

టంగుటూరు: మండలంలో రికవరీ శాతం తక్కువగా ఉందని, వీఓఏలు రికవరీపై దృష్టి సారించాలని కొండపి నియోజకవర్గ ఏరియా కో ఆర్డినేటర్ గుంజి రాంబాబు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో వీఓఏలతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ మండలంలోని గ్రూపులకు అందిన వివిధ బ్యాంకు లింకేజీ లోన్లు రికవరీ ఈ నెల 28లోగా చేయాలని చెప్పారు. రికవరీ చేయలేని వీఓఏలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీపీఎం సనిత, ఏపీఎం హనుమంతురావు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న ఆటో

టంగుటూరు: టోల్ ప్లాజా నుంచి ఆటో రాంగ్ రూట్‌లో వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద శనివారం జరిగింది. జాతీయ రహదారి పోలీసుల కథనం ప్రకారం.. టంగుటూరు గ్రామానికి చెందిన టి.మోక్షిత బైకుపై ఒంగోలు నుంచి వస్తుండగా ఎదురుగా ఆటో రాంగ్ రూట్‌లో వచ్చి బలంగా ఢీకొట్టింది. ద్విచక్రవాహనం నడుపుతున్న మోక్షిత కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆటో అదుపుతప్పి ద్విచక్ర వాహం వెనుక వస్తున్న కారును కూడా ఢీకొట్టింది. కారు ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది. క్షతగాత్రురాలిని చికిత్స కోసం జాతీయ రహదారి అంబులెన్సులో రిమ్స్‌కు తరలించారు.

జీవనోపాధుల మెరుగుకు ప్రభుత్వం చర్యలు

కనిగిరి రూరల్: మహిళా సమాఖ్య సంఘాల్లో జీవనోపాధుల మెరుగునకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వైకేపీ ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాన్ అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో మండల సమాఖ్యలోని వీఓలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం ఫైనాన్స్ నరసింహారావు మాట్లాడుతూ గ్రూప్ సభ్యుల్లో జీవనోపాధుల సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సభ్యులకు కావాల్సిన గేదెలు, గొర్రెలు, మేకలు, దుకాణాలు పై సర్వే చేస్తున్నట్లు చెప్పారు. అన్ని గ్రూపులు ఏ గ్రేడ్‌లో వచ్చేలా సకాలంలో రుణాలు, సీఐఎఫ్, చెల్లించాలన్నారు. ఏపీఎంలు శేషు, జీవరత్నం, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కోడిగుంపలలో బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: పేదల అభ్యున్నతికే ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని బలిజపాలెం సచివాలయం పరిధిలోని కోడిగుంపలలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రతి ఇంటికివెళ్లి గడిచిన నాలుగేళ్ల కాలంలో పేదలు ప్రభుత్వం నుంచి పొందిన వివిధ పథకాల లబ్ధి వివరాలను వివరించి వారికి వివరాలతో కూడిన బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్ల పనితీరు, వారు అందించే సేవలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామం, కాలనీకి చెందిన దావీదు, అబ్రహంలు రోడ్లకు ఇరువైపులా సైడుకాల్వలు లేవని మురికినీరు నిల్వ ఉండి ఇబ్బందికరంగా ఉంటుందని ఎమ్మెల్యేదృష్టికి తేగా త్వరలో సైడుకాల్వల నిర్మాణానికి నిధులు మంజూరుచేసి కాల్వల నిర్మాణం చేపడతామన్నారు. గ్రామానికి చెందిన రాజా, బాస్కర్‌లు మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు సరిగా లేవని, దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, కొన్ని శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని ఎమ్మెల్యేకు తెలపగా నూతన విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ సరఫరాల్లో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు తమకు నివేశనాస్థలాలు ఇప్పించాలని కోరగా తక్షణం వలంటీర్లద్వారా దరఖాస్తు చేసుకోవాలని అర్హత ఉంటే మరో 3 నెలల్లోనే మంజూరు చేస్తామన్నారు. ఇటీవల కొత్తగా రేషన్‌కార్డులు దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో నూతన కార్డులు పంపిణీ చేస్తామని, వెంటనే ఇతర పథకాలకు అర్హత ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు చిన్నపాటి లోపాలు ఉన్నా వాటిని తక్షణం సరిదిద్ది అర్హులైన పేద ప్రజలకు పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రజసమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి పేరుప్రతిష్టలు తేవడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజల అభిమానం చూరగొనాలన్నారు. ఎమ్మెల్యేకు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పూలతో, హారతులతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కరణం వెంకట్రావు, బొమ్మన శ్రీనివాసులు, మాటూరి కిషోర్, ఒంటేల ప్రసాద్, చప్పిడి మాలకొండరాయుడు, మన్నెం మాధవరావు, కొప్పల నాగరాజు, చీమలదిన్నె రమణయ్య, శేషం జాన్, మన్నెం కొండలరావు, భీమవరపు మాల్యాద్రి, జొన్నలగడ్డ గోవిందయ్య, చల్లా నారాయణయాదవ్, తాళ్ల నాగేశ్వరరావు, బ్రంగి వెంకటేశ్వర్లు, ఏసురత్నం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పామూరు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్ జిలానీబాష అన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో శనివారం హరితభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక్క మొక్కైనా నాటి సంరక్షించాలన్నారు. ఈసందర్భంగా ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ కిషోర్, కాకొల్లు వెంకటరత్నం, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు 13 టీవీలు

సింగరాయకొండ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు నాడు–నేడు పథకం కింద డిజిటల్ పాఠాలు చెప్పేందుకు ప్రభుత్వం ఫేస్–1 కింద 8 పాఠశాలలకు 13 టీవీలు సరఫరా చేసినట్లు ఎంఈఓ బి. శివన్నారాయణ తెలిపారు. కనుమళ్ల ఎస్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల, కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాల, సింగరాయకొండ రోషిణి ప్రాథమికోన్నత పాఠశాలకు ఒకటి చొప్పున, సోమరాజుపల్లి పంచాయతీ టీపీ నగర్ ప్రాథమిక పాఠశాల, పాకల పంచాయతీ పల్లెపాలెం ప్రాథమిక పాఠశాల, ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెం ప్రాథమిక పాఠశాల, శానంపూడి ప్రాథమికోన్నత పాఠశాల, మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 2 చొప్పున సరఫరా చేసినట్లు ఆయన వివరించారు. శనివారం కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రభుత్వం సరఫరా చేసిన టీవీని ఆయన స్వయంగా పరిశీలించారు. ఎంఈఓ శివన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాడు–నేడు పథకం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కల్పించటంతో పాటు కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా నూతన ఒరవడిలో విద్యను అందించేందుకు భారీ టీవీలు కూడా సరఫరా చేసిందని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.సురేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

పామూరు: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా నాయకురాలు బత్తుల పరిమళాదేవి, మండల అధ్యక్షురాలు జి.భానుమతి అన్నారు. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో శనివారం సాయంత్రం మణిపూర్‌లో మహిళలపై జరిగిన అమానుష చర్యను నిరసిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. తక్షణం దోషులను శిక్షించాలన్నారు. ఐద్వా మండల కార్యదర్శి ఖాదరున్నీసా, అంకమ్మ, నాంచారమ్మ, మదారమ్మ, రమీజా, అంజలి, కొండమ్మ, రమణమ్మ, జేవీవీ నాయకులు కె.శంకర్, అల్లాబక్షు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళకు గాయాలు

హనుమంతునిపాడు: నీలకంఠాపురం పొలంలో గేదెలు మేపుతున్న మహిళ తలకు వేలాడుతున్న విద్యుత్ తీగ తగిలి షాక్ గురై గాయాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దుగ్గిలి చెన్నయ్య భార్య దుగ్గిలి చెన్నమ్మ పొలంలో గేదెలను మేపుకుంటోంది. విద్యుత్ స్తంభం వద్ద తలపై టవలు వేసుకొని నిలబడింది. అక్కడే తెగి వేలాడుతున్న తీగె తగిలి షాక్ గురై పడి పోయింది. కుటుంబ సభ్యులు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కరెంటు సరఫరా నిలిపేయాలని తిమ్మారెడ్డిపల్లి సబ్ స్టేషన్ విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా స్పందించలేదన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ఐదవ వార్డులో శనివారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వార్డులో తక్షణ పారిశుధ్య చర్యలను చేయించారు. స్థానికులు పలు సమస్యలను చైర్మన్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం(పీసీపల్లి): గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సచివాలయాలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంగా పనిచేసుకొని చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎంపీడీఓ ఈశ్వరమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సిబ్బంది 108, 104, ఏఎన్‌ఎంలు గ్రామాల్లో పర్యటించి అంటువ్యాధులు రాకుండా చూడాలని, వీలైతే మెడికల్ క్యాంపులు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఉండే అధికారులు ప్రజలకు బాధ్యతగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, ప్రవిజన, ఏఓ మధు, ఆర్‌డబ్ల్యూఎస్ రమేష్, ఆర్‌ఎండబ్‌బి రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పొగాకు సరాసరి ధర రూ.241

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ.241 పలికింది. చిరుకూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1203 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 1110 కొనుగోలు చేశారు. 93 పొగాకు బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.250 కాగా కనిష్ట ధర రూ.160 పలికింది. సరాసరి రూ.241.45 ధర పలికింది. వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

మాలకొండ ఆదాయం రూ.10,03,974

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.10,03,974 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.25,280, తలనీలాలు రూ.50,475, ప్రత్యేక దర్శనం రూ.2,54,800, లడ్డుప్రసాదాలు రూ.2,01,610, అన్నదానం రూ.3,89,839, రూమ్‌అద్దెలు రూ.26,200 ఇలా కలిపి రూ.10,03,974 వచ్చినట్లు పేర్కొన్నారు.